ప్రజాశక్తి

శుక్రవారం 27 జూన్ 2025 · 8 పేజీలు

ఎన్‌టిఆర్ · కృష్ణా







విజయవాడలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు, ఎంఎల్ఎ గద్దె

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

- మంత్రి కొల్లు రవీంద్ర
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ర్యాలీలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. మచిలీపట్నంలో సాయిబాబా గుడి వద్ద నుంచి జిల్లా పరిషత్ సర్కిల్ వరకు సాగిన నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీలో మంత్రి కొల్లు రవీంద్రతోపాటు ఐజీ అశోక్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక



మచిలీపట్నంలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఐజి అశోక్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

వద్దకు చేరుకుని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి ఎంజీ రోడ్డులో మెగా వాకథాన్ జరిగింది. ప్రజలకు డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన పెంపొందించి, మాదకద్రవ్య రహిత జిల్లా, రాష్ట్రం, దేశం లక్ష్యంగా నిర్వహించిన ఈ వాకథాన్‌లో వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల (మిగతా 2లో)

నిలిచిన అత్యవసర సేవలు

- నగరంలో మంచినీటి సరఫరాకు అంతరాయం
- వెహికల్ డిపోలో స్తంభించిన కార్యకలాపాలు
- ఆగిపోయిన పార్కుల నిర్వహణ



సమ్మెలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో విజయవాడ నగర పాలక సంస్థకు సంబంధించి అత్యవసర సేవలు నిలిచిపోయాయి. తమ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరితో విసిగిపోయిన ఇంజినీరింగ్ కార్మికులు రోడ్డెక్కారు. దీంతో అత్యవసర సేవలు ఆగిపోయి ప్రజలు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. ఇదే రీతిలో పలు కార్యకలాపాలు ఆగిపోయాయి. వేతనాలు పెంపుదలతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ (వాటర్, పార్కు, మెకానిక్, స్ట్రీట్‌లైటింగ్, టౌన్‌ప్లానింగ్) కార్మికులు బుధవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ (సిఐటియు) ఆధ్వర్యాన వందలాది మంది ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో విఎంసిలోని ఆయా సెక్షన్లలో అత్యవసర సేవలపై తీవ్ర ప్రభావం పడింది. ప్రధానంగా కొండ ప్రాంతాల ప్రజలకు, ఇతర ప్రాంతాలకు రక్షిత మంచినీటి సరఫరా నిలిచిపోయింది. హెడ్ వాటర్ వర్క్స్ నుంచి నీటిని పంపింగ్ చేసి నగర ప్రజలకు పైపుల ద్వారా సరఫరా చేయడానికి నిరంతరం 13 బూస్టర్లు పని చేస్తుంటాయి. అయితే కార్మికుల సమ్మెతో ఎనిమిది బూస్టర్లు పూర్తిగా ఆగిపోయాయి. వీటి పరిధిలోని వన్‌టౌన్ మల్లిఖార్జునపేట, కబేళా తదితర ప్రాంతాల్లో ఒక పూట పూర్తిగా మంచినీటి సరఫరా జరగలేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు పూటలా మంచినీరు సరఫరా చేయాల్సి ఉండగా, ఒక పూటకే సరఫరా పరిమితమైంది. అలాగే సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల పరిధిలోనూ అడపాదడపా రక్షిత మంచినీటి సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపింది. విఎంసి వెహికల్ డిపో మెకానిక్‌లు కూడా సమ్మె చేస్తుండటంతో డిపోలో కార్యకలాపాలు స్తంభించాయి. పార్కుల నిర్వహణ పని నిలిచిపోయింది. వీధి లైట్ల వ్యవస్థపై కూడా ప్రభావం చూపించింది. కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో గత్యంతరం లేక వేలాది మంది కార్మికులు సమ్మె బాపట్టారు. దీంతో అత్యవసర సేవలు నిలిచిపోయిన ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం తక్షణం స్పందించాలని, సమ్మె ఉధృతం కాకుండా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

లేపాక్షి షోరూమ్‌ల విస్తరణకు చర్యలు

చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

వార్త 2లో

రాజధాని దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

తుళ్లూరు డిఎస్‌పికి ప్రజాసంఘాల నేతల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధానిలోని మందడం గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని అడిగిన దళిత మహిళలపై తుళ్లూరు పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని ప్రజా సంఘాల నాయకులు, దళితులు కోరారు. ఈ మేరకు మందడంలోని డిఎస్‌పి కార్యాలయంలో గురువారం అర్జీ అందజేశారు. అసెంబ్లీకి ఆనుకొని ఉన్న మందడంలో మూడు నెలల నుండి మంచినీరు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న మహిళలు మంచినీరు ఇవ్వాలని అడగటం కూడా నేరమా ప్రజా సంఘాల నేతలు ఎం రవి, ఎం భాగ్యరాజు ప్రశ్నించారు. కష్ణా నదికి ఆనుకొని ఉన్న రాజధాని గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. మూడు నెలలుగా మందడం దళితవాడలో మంచినీరు (మిగతా 2లో)



గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు జీవో త్వరలో తెస్తాం

ఉపసభాపతి రఘురామ

ప్రజాశక్తి - ఉంగుటూరు : రవాణారంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు రవాణా వాహనాలపై సంవత్సరానికి గరిష్టంగా రూ.23 వేలు ఉన్న హరితపన్నును రూ.3 వేలకు కూటమి ప్రభుత్వం తగ్గించిందని, దీనిపై త్వరలో జీఓ తెస్తామని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకష్ణంరాజు అన్నారు. అంపాపురంలో ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చి సెంటరు రాష్ట్ర రవాణాశాఖ నుండి అధికారిక గుర్తింపు (అక్రిడిటేషన్) పొందిన సందర్భంగా హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మొదటి బ్యాచ్ ట్రైనీలకు ఆయన గురువారం సర్టిఫికెట్లు అందచేశారు. ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్ ఎ.మోహన్, ఆర్.టి.వో నిమ్మగడ్డ శ్రీనివాస్ (గుడివాడ), రాష్ట్ర లారీ ఓనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు, లారీ ఓనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రావి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - వత్సవాయి (పెనుగంచిప్రోలు) : లేబర్ కోడ్ లను రద్దు, కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు పెనుగంచిప్రోలు మండల సమావేశం స్థానిక కార్యాలయంలో టి. సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కమల మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పేరుతో ఆశ, అంగన్వాడి వర్కర్లకు ఇచ్చే సంక్షేమ పథకాలలో ముఖ్యమైన వితంతు పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు నిలిపివేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ధారా నాగేశ్వరరావు, పి.సుజాత, బి అనూష తదితరులు పాల్గొన్నారు.



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

అధికారులకు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దష్టి పెట్టి బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టరేట్లో జరిగిన ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు రూపొందించిన చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. పద్దెనిమిదేళ్లలోపు బాల బాలికలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తించిన బాలలను బడిలో చేర్పించాలని ఆదేశించారు. ప్రత్యేక బందాల దాడులతో బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన చిన్నారులకు మంచి భవిష్యత్తును కల్పించేందుకు వారికి విద్యావకాశాలు కల్పించాలన్నారు. నైపుణ్య కోర్సుల ద్వారా మంచి కెరీర్‌ను అందించేందుకు సమన్వయ శాఖల అధికారులు కషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టాస్క్‌ఫోర్స్ బందాలు తమ దాడులను ఉదతం చేయాలన్నారు. దాడుల్లో గుర్తించిన బాల కార్మికులను వత్తి విద్యాకోర్సులు, వొకేషనల్ కోర్సులలో చేర్పించి వారికి ఆసరా కల్పించాలన్నారు. పి4 పథకం కింద వారి తల్లిదండ్రుల బంగారు కుటుంబాలకు యజమానులు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవి మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలో నైపుణ్య శిక్షణ, వొకేషనల్ ఇంటర్మీడియట్ కోర్సుల్లో ఉచిత విద్యనందించి శిక్షణ అందించాలని సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఫాన్ ఇండియా చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన 13 మంది అడల్ట్స్ అండ్ లేబర్‌కు కనీస వేతనాలు చెల్లింపుతోపాటు బాలకార్మిక వ్యతిరేక చట్ట ప్రకారం



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలలు, కౌమారదశ కార్మిక (నిషేధం, నియంత్రణ) 1986 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పోలీస్, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థల సభ్యుల కమిటీ బాలకార్మికులను గుర్తించాలన్నారు. కౌమార దశలో గుర్తించిన బాలకార్మికులకు ఆసక్తి గల చేతి వత్తిలో శిక్షణ అందిస్తే భవిష్యత్‌లో వారిని జీవనోపాధి కలుగుతుందన్నారు. బాల కార్మిక చట్టాలపై ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినప్పుడు బాల కార్మిక వ్యవస్థను సమూలంగా రూపు మాపగలుగుతామన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్.ఆషారాణి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర్స్ డి.రామచంద్రరావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ జె. ఇందుమతి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేట్ జి.మహేశ్వరరావు, వాసవ్య మహిళ మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, దిశ స్టేషన్ ఆఫీసర్ కె.వాసవి పాల్గొన్నారు.



లేపాక్షి షోరూమ్‌ల విస్తరణకు చర్యలు

చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో, వెలుపల కొత్త షోరూమ్‌ల ఏర్పాటుతో వ్యాపార విస్తరణపై దష్టి సారిస్తున్నట్లు ఏపీ హస్తకళల అభివద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (లేపాక్షి) చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోనూ కొత్త లేపాక్షి షోరూమ్‌ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. విజయవాడ గాంధీనగర్ లేపాక్షి భవనంలో ఏపీహెచ్‌డీసీ లిమిటెడ్ 182వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. డాక్టర్ హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హస్తకళా ఉత్పత్తులకు పెద్దఎత్తున ప్రచారం కల్పించడంతోపాటు వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ)లను ప్రోత్సహించడంపై కీలక చర్చ జరిగింది. లేపాక్షి షోరూమ్‌ల ద్వారా అమ్మకాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకొని, హస్తకళా ప్రియులకు నాణ్యమైన సేవలు అందిస్తూ కార్పొరేషన్ లాభాల బాటలో పయనించేలా వినూత్న కార్యాచరణ చేపట్టడంపైనా చర్చించారు. సోషల్ మీడియా ద్వారా లేపాక్షి బ్రాండ్‌కు విస్తత ప్రచారం నిర్వహించడం, హోర్డింగ్‌ల ఏర్పాటు వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ పాల్గొన్నారు.

రైతు బజారులో జెసి తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ : రైతు బజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేంది లేదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వినియోగదారులకు కూరగాయలు, నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు. నగరంలోని కష్ణలంక రైతుబజారును గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్టేట్ అధికారి సిహెచ్.జాన్ విక్టర్ పాల్గొన్నారు.



డ్వాక్రా బజార్ల ఏర్పాటు కృషి : ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ : నగర పరిధిలో డ్వాక్ర సంఘాల అభివద్ధికి వారు తయారు చేస్తున్న ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే నిమిత్తం డ్వాక్రా బజార్లు ఏర్పాటు చేస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. విజయవాడ మెప్మా విభాగం అధికార యంత్రాంగంతో ఆయన గురువారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ నగరంలో ఉన్న దాదాపు 14 వేల డ్వాక్రా గ్రూపుల అవసరాల ఆధారంగా స్వయం ఉపాధికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కామన్ పెసిలిటీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెప్మా పివో వెంకట నారాయణ, జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు కె.మీనాక్షి, టిఇలు, సిడిఒలు, ఎస్.డబ్ల్యూలు, సివోలు, సిఎల్ఆర్‌పిలు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

సాంకేతికతపై ఆన్‌లైన్ శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో డిజి లక్ష్మి కింద నమోదైన సభ్యులకు గురువారం పటమట సర్కిల్ -3 కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యాన డిజి లక్ష్మి నిర్వహణపై ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ మాట్లాడుతూ వారి విధి విధానాలు, ప్రజలకు డిజి లక్ష్మిపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. స్వయం సహాయక బందాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇదో మంచి అవకాశమన్నారు.

మొదటిపేజీ తరువాయి

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

ప్రతినిధులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా నినదించారు. యువతా మేలుకో.. మత్తు మానుకో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం మొత్తం ఏకమై డ్రగ్స్‌పై పోరాటం చేస్తోందన్నారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమితరిమి కొడతామని పేర్కొన్నారు. విషం తీసుకుంటే ఒకేసారి ప్రాణం పోతుందని, అదే మాదకద్రవ్యాలు అయితే వాటిని తీసుకున్న మనిషిని, ఆ కుటుంబాన్ని నాశనం చేస్తుందని, చివరకు సమాజానికి కీడు జరుగుతుందని వివరించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి డ్రగ్స్‌ను సమాజం నుంచి దూరం చేయడం ముఖ్యమన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇందుకు ఈగల్ క్లబ్స్‌తోపాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమిస్తున్నామని వివరించారు. డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్ లేదా సచివాలయంలో సమాచారం అందించాలని, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972 కూడా అందుబాటులో ఉందని తెలిపారు. కౌన్సెలింగ్ సేవలతో పాటు డీ అడిక్షన్ సెంటర్ కూడా సేవలందిస్తున్నట్లు వివరించారు. సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతోందని, పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం కింద 11 మందిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పటికే ఐదుగురిపై ఈ చట్టాన్ని ప్రయోగించామని వివరించారు. ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి దూరం చేసేందుకు సమష్టి కషి అవసరమన్నారు. అనంతరం అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీలు కేజీవీ సరిత, ఏబీటీఎస్ ఉదయరాణి, అడిషనల్ డీసీపీ జి.రామకష్ణ, ఏసీపీ కె.దామోదర్ రావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఎన్‌ఎస్‌ఎస్ సమ్వయకర్త డా. కొల్లేటి రమేష్, వివిధ కళాశాలల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. విజయవాడ నగర పాలక సంస్థలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి పాల్గొన్నారు.

రాజధాని దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

సరఫరా కాకపోవడం, అప్పుడప్పుడు మంచినీరు సరఫరా జరిగినా మురికి నీళ్లు రావడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ దళితులు, మహిళలు పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆందోళన చేపట్టారని అన్నారు. రాజధాని గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి అధికారులు ప్రయత్నించకపోగా, మంచినీరు అడిగిన దళిత మహిళలపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. అర్జీ అందజేసిన వారిలో ఆర్‌టిఐ జాతీయ అధ్యక్షులు పి చంద్రమోహన్, కోలేటి అనిల్, బేతపూడి రమేష్, కుంభా ఆంజనేయులు, కట్టెపోగు సునీత, గడ్డం హదయమ్మ, జి ప్రసాద్, జి.యశోద తదితరులు ఉన్నారు.

అక్రమ కేసులు దుర్మార్గం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

మందడంలో మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని ఆందోళన చేసిన దళితులు, పేదలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. పంచాయతీ, సిఆర్‌డిఎ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ మందడం గ్రామ దళితవాడ ప్రజలకు మంచినీరు అందించడంలేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు మంచినీటి కోసం పార్టీలకతీతంగా ఆందోళన చేసిన 28 మందిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని పేర్కొన్నారు. తుళ్లూరు పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్ 189 (2), 127 (2), రెడ్‌విత్ 190 ప్రకారం క్రైమ్ నెంబర్ .120/2025, ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. దళితులు, దళిత మహిళలపై కేసులు నమోదు చేశారని, వీరిలో అత్యధికులు టిడిపి కార్యకర్తలని, సిపిఎం, వైసిపి కార్యకర్తలు కూడా ఉన్నారని బాబూరావు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం అమరావతి రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలపై అనేక అక్రమ కేసులు మోపిందని, కూటమి ప్రభుత్వం ఆ కేసులను ఎత్తివేస్తానని హామీ ఇచ్చినా ఒక కేసు మినహా మిగిలిన కేసులు ఎత్తివేయలేదని పేర్కొన్నారు. పాత కేసులు ఎత్తివేయకపోగా ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తున్న అమరావతి ప్రాంత ప్రజలపైన, దళితులు, మహిళల పైన కూటమి ప్రభుత్వం కేసులు నమోదు చేయటం బాధాకరమని పేర్కొన్నారు. సిఎం, హోం మంత్రి జోక్యం చేసుకుని అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణ లక్ష్యం కోసం అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నగరంలోని సాయిబాబా గుడి వద్ద నుంచి జిల్లా పరిషత్ సర్కిల్ వరకు నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు ఐజీ అశోక్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, అధికారులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంతో మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని, మంత్రి నారా లోకేష్, హోం, వైద్య ఆరోగ్య తదితర శాఖల మంత్రులతో పాటు తానూ ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా పోలీస్, ఎక్సైజ్ శాఖలతో ఈగల్ టీంల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, త్వరలో ప్రతి జిల్లాలోనూ ఈ బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, మెప్మా పీడీ సాయిబాబు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, పశు సంవర్ధక శాఖ అధికారి చిననరసింహులు, ఐఆర్‌సిఎస్ కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, నాయకులు కుంచె నాని పాల్గొన్నారు.

ఉంగుటూరు: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎస్సై యు గోవిందు, ఎమ్మార్వో జే విమల కుమారి, ఎంపీడీవో ఈ సత్యకుమార్, హై స్కూల్ హెచ్ఎం సిహెచ్.అనిత తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** తోట్లవల్లూరులో మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు, తాసిల్దార్ కుసుమకుమారి, ఎంపీడీవో రవికాంత్ పాల్గొన్నారు. **నందివాడ:** నందివాడలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మార్వో ఎన్.గురుమూర్తిరెడ్డి, ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు. **కోడూరు:** మేరకగౌడపాలెం బస్టాప్ నుంచి కోడూరు ప్రధాన సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. **గుడ్లవల్లేరు:** ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఈవూరి వాణి పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గన్నవరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివప్రసాద్, ఎస్సై సురేష్, తాహసిల్దార్ వెంకట శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత పాల్గొన్నారు. **గుడివాడ:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ సెంటర్, వాసవి చౌక్, ఏజీకే స్కూల్ సెంటర్ మీదుగా కైకాల కళామందిర్ వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువతతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, ఆర్‌డిఓ జి.బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, తాసిల్దార్ టివి కిరణ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, సిఐలు కొండపల్లి శ్రీనివాసరావు, చిన్ని నాగదుర్గాప్రసాద్ పాల్గొన్నారు. పట్టణ పరిధిలో పలు పాఠశాలలో నషాయుక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎ.విజయ ఫ్లారెన్స్ మాట్లాడారు. **మొవ్వ:** కూచిపూడి పోలీస్‌స్టేషన్, మొవ్వ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, మొవ్వ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్), మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల నుంచి అధికారులు, విద్యార్థులు ప్రదర్శన, మొవ్వ ప్రధాన జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే మస్తాన్, జూనియర్ కాలేజీ ప్రధానాచార్యులు డి.సత్యనారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎస్ ప్రసన్న విశ్వనాధ్, కూచిపూడి ఎస్సై కేఎన్ విశ్వనాథ్, ఎక్సైజ్ సీఐ బి.వడాలరాజు, ఎస్సై లక్ష్మీకాంతం పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లిలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు కంచర్ల రామారావు జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు స్కూల్, కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తాసిల్దార్ రవికాంత్, మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ యువకుమార్, ఎస్సై కే శ్రీనివాన్, ఎంపీపీ తుంగల సుమతీదేవి తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. **కంకిపాడు:** స్థానిక హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ భావన్నారాయణ, సీఐ మురళీకృష్ణ, అదనపు ఎస్ఐ తాతాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం: గ్రామీణ ప్రాంతంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో దాతల సాయం కీలకంగా మారిందని కేసరపల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు(చిన్ని) కొనియాడారు. ఇంటర్లో రాష్ట్రస్థాయి ఎనిమిదో ర్యాంకు సాధించిన గన్నవరం నియోజకవర్గానికి చెందిన తోట కుసుమను సత్కరించి తన వంతు సహాయంగా ఉన్నత చదువులు చదువుకోవటానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్ బాబు, ప్రముఖ న్యాయవాది సొంటి వీరబాబు, చిన్ని యువసేన నాయకులు బోయపాటి తారక రామారావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలోని 21 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి గల వద్ధులకు, దివ్యాంగులకు రేషన్ బియ్యాన్ని గురువారం ఉదయం నుంచి పంపిణీ ప్రారంభించారు. మండలంలోని 38 రేషన్ షాపుల డీలర్లు వద్ధులు, దివ్యాంగుల ఇంటికి వెళ్లి రేషన్ బియ్యాన్ని అందజేశారు. లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని పంపిణీ చేసే ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ కే మస్తాన్, డిప్యూటీ తాహసిల్దార్ సిహెచ్ రఘురాం, సీనియర్ అసిస్టెంట్ ఎల్ రామ మోహన్ రావు, ఆర్ఐ విజయదుర్గ వేర్వేరుగా పరిశీలించారు.

పోలీస్ శాఖకు మూడు వాహనాలు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ శాఖకు నాగాయలంకకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ అధినేత గడ్డి పాటి శ్రీనివాసరావు (జిఎస్‌రావు) మూడు బొలెరో వాహనాలను సమకూర్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు వీలుగా వాహనాన్ని సమకూర్చుతానని పోలీస్ శాఖకు హామీ ఇచ్చారు. ఇప్పటికే నాగాయలంక పోలీస్ స్టేషన్‌కు వాహనాన్ని అందించిన జిఎస్‌రావు గురువారం మరో మూడు వాహనాలను ఐజి అశోక్‌కుమార్ చేతుల మీదుగా ఎస్పీ గంగాధరకు అప్పగించారు. తాను ముందుగా చెప్పినట్లు తొమ్మిది బెలోరో వాహనాలకు అదనంగా మరో వాహనాన్ని హైవే పెట్రోలింగ్ కోసం ఇస్తానని ఐజి అశోక్ కుమార్కు తెలిపారు. దీంతో నియోజకవర్గానికి మొత్తం పది నూతన బొలెరో వాహనాలు సమకూరుతాయని, వీటితో మరింత సమర్ధవంతంగా అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులు విధులు నిర్వహించాలని ఐజి సూచించారు. అనంతరం ఎస్పీ గంగాధర్‌తో కలిసి జిఎస్‌రావును ఘనంగా సత్కరించి పోలీస్ శాఖ తరపున జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శీలం అశ్విని కుమార్, తుమ్మల చౌదరిబాబు, కోనేరు బలరాం పాల్గొన్నారు.



అందుబాటులో వరి విత్తనాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఎంటియు 1318 వరి విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి జి.రమేష్ అన్నారు. ఇప్పటివరకు మండలంలో 660 క్వింటాళ్ల వరి విత్తనాలు సబ్సిడీపై సరఫరా చేశామని, ఇప్పుడు 75 క్వింటాల విత్తనాలు తేలప్రోలు రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

బాలికపై లైంగిక దాడి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిడ్కో కాలనీలో కొత్తపేటకు చెందిన బాలికపై అదే ప్రాంతంలో నివాసముండే బాలుడు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి లైగింక దాడికి పాల్పడ్డాడనే ఆరోపణలపై కేసు నమోదు చేసినట్లు తాలుకా పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన కొత్తపేటకు చెందిన బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు, తనపై అదే ప్రాంతానికి చెందిన బాలుడు టిడ్కో గృహంలోకి తీసుకువెళ్లి లైంగికంగా దాడి చేసినట్లు తెలిపిందన్నారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడివాడ : గూడ్స్ రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీస్ ఎస్ఐ మహబూబ్ షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలోని కైకలూరు రైల్వే స్టేషన్ నుండి మండవల్లి రైల్వే స్టేషన్ మధ్యలో రైల్వే ట్రాక్‌ను దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని కైకలూరు వైపు నుండి వస్తున్న గూడ్స్ రైలు ఢీకొని ప్రమాదవశాత్తు మరణించినట్లు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతుడి సమాచారం తెలిసిన వారు గుడివాడ రైల్వే పోలీసు స్టేషన్‌లో ఫోన్ నెంబర్ 9440627570, 9866221412కు సమాచారము తెలియజేయాలన్నారు.



వ్యభిచార గృహంపై దాడి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాయపాలెం పంచాయతీకి చెందిన లక్ష్మీ నగర్ కాలనీలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు తాలుక ఎస్ఐ ఎన్. చంటిబాబు తెలిపారు. గురువారం స్థానిక తాలుకా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ గుడివాడ రూరల్ మల్లాయపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో వ్యభిచార గహాన్ని నిర్వహిస్తున్న కోరాడ శివకుమారి, ఆమె భర్త పోలిరాజులు బాధిత మహిళతో వ్యభిచారం చేయిస్తునట్లు విశ్వసనీయ సమాచారం ఆధారంగా అరెస్ట్ చేశామన్నారు. రూరల్ సిఐ సోమేశ్వరరావు దార్యాప్తులో కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

పాఠశాలకు మోటారు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం కూడా అవసరమని ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం గన్నవరం చింతలపేటలోని ఎంపీపీఎస్ స్కూల్లో మంచినీటి సౌకర్యార్థం మోటర్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నట్లు గుర్తు చేశారు. పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. అనంతరం ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన హెచ్ఎం కుమారి, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ రాజశేఖర్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా వచ్చిన హెచ్ఎంకు స్వాగతం పలికారు.



నవ్యకు రెండు బంగారు పతకాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలో బుధవారం జరిగిన కృష్ణా యూనివర్సిటి స్నాతకోత్సవంలో నోబుల్ కళాశాల ఎమ్మెస్సీ విద్యార్థిని మన్నెం నవ్య రెండు విభాగాల్లో బంగారు పతకాలు సాధించింది. యూనివర్సిటి పరిధిలో అత్యధిక సిజిపిఎ, బాలికల విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ ఎస్ అబ్బుల్ నజీర్ చేతుల మీదుగా, విద్యాశాఖ నారా లోకేష్ సమక్షంలో గోల్డ్ మెడల్స్ అందుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్, అధ్యాపకులు రోహిణి, పద్మిని తదితరులు నవ్యకు అభినందనలు తెలిపారు.



లోకేష్‌కు నాగలి బహూకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా యూనివర్సిటిలో బుధవారం జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన యువగళం రథసారధి, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉదయం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ప్రభుత్వ పరంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి నారా లోకేష్‌కు నాగలి బహూకరించారు.



నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి - వత్సవాయి : చిలకలు వైరా రహదారిపై లింగాల బ్రిడ్జి వద్ద రెండు గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. లింగాల బ్రిడ్జి మరమ్మతులు జరగడంతో డైవర్షన్లో రోడ్డుపై మట్టి పోయడంతో వాహనాలు రెండు వైపులా తొలగటానికి పలు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ఒక పక్క వాహనాలు వెళ్లిన తర్వాత మరో పక్క వాహనాలు వెళ్లాయి. హెవీ వాహనాలు కూడా రావడంతో ఆ రహదారి బురదమయంగా మారింది. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆ రోడ్డు నానిపోయి బురదగా మారిపోయింది. లింగాల బ్రిడ్జి వాహనాలు వదలడంతో బస్సులు, సిమెంటు లారీలు, బొగ్గు లారీలు, స్కూల్ బస్సులు సైతం కూడా ఈ రహదారి గుండా వెళ్తున్నాయి. దీంతో బుర్రమయంగా ఉన్న రహదారిపై వన్ బై వన్ వాహనాలు వెళ్ళటంతో లింగాల బ్రిడ్జిపై రెండు గంటలపాటు రహదారి స్తంభించిపోయింది. దీంతో వాహనదారులే జాగ్రత్తలు పాటిస్తూ వెళ్లిపోయారు. దీంతో క్లియర్ అయింది.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలోని 64వ డివిజన్ కండ్రిక టిడిపి కార్యాలయం వద్ద 'హెల్త్ ఫర్ ఆల్ అనే' నినాదంతో ఒమేగా అను హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ బొండా ఉమా మహేశ్వరరావు పాల్గొని మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఒమేగా అను హాస్పిటల్స్ వారు సంయుక్తంగా సెంట్రల్ నియోజకవర్గంలో అత్యధికంగా నివసించేటువంటి పేదవారు ఉన్న ప్రాంతాలలో ఇసిజి చెకప్ పరీక్షలు నైపుణ్యం కలిగినటువంటి వైద్యులచే నిర్వహించి మందులు అందజేసి వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమని ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె బాబు, రమణ, స్వీట్ రమణ పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ 2025- 2026 లయన్ స్టిక్ ఇయర్‌కి క్లబ్బు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిగా వై.బాబూరావు, నందం దుర్గా ప్రసాద్, పోతిన పవన్ ను నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం గౌతమ్ పబ్లిక్ స్కూల్‌లో సీనియర్ మెంబర్ లయన్ ఎన్‌వి.రావు, లయన్ సూర్యరావు, లయన్ బి ఎస్ కే పట్నాయక్, లయన్ ఏడుకొండలు, బాయిన శేఖర్ బాబు నూతనంగా నియమితులైన ముగ్గురిని సత్కరించారు. రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ అఫ్ స్మైల్స్ ఆధ్వర్యంలో కొత్తపేట ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ పేరుని నిలబెడతామని వెల్లండించారు.

దుర్గమ్మకు నగరాల దేవస్థానం సారె

ప్రజా శక్తి- విజయవాడ సిటీ : నగరాల సీతారామస్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా కనకదుర్గమ్మకు తొలిసారె సమర్పించారు. గురువారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రికి సుమారు 200 మంది మహిళలు, మేళ తాళాలు, కోలాట బృందాలు అమ్మవారికి సారెతో ఊరేగింపుగా సాగారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు.

అన్నదానం

ప్రజాశక్తి జగ్గయ్యపేట : వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన పథకముడి నాగేశ్వరరావు, జగన్మోహన్రావు, రంగారావు తల్లిదండ్రులు మంగమ్మ వెంకట్రామయ్య జ్ఞాపకార్థం జగ్గయ్యపేట పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మంగొల్లు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు (వాటర్, పార్క్, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) జీతాలు పెంచాలని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని రెండో రోజు నిరవధిక సమ్మెలో భాగంగా నిర్వహించిన ధర్నాలో గురువారం మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ధోనెపూడి కాశీనాథ్ మాట్లాడారు. జీతాలు పెంచాలని దశాబ్దాల పోరాటమని వాటర్ సెక్షన్ పార్క్ సెక్షన్ వెహికల్ డిపో మెకానికల్ సెక్షన్ స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ అనేక విభాగాల్లో చేస్తున్న సమ్మె అని ఇది అన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం రూ.21 వేలు జీతం రూ.24,500లు జీతం ఇవ్వాలని, దీనికి తోడు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రభుత్వం రూ.12 వేలు లోపలే ఉండాలని రూ.12 వేలు దాటితే పథకాలు వర్తించవని కలెక్టర్ చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ సిఐటియులో ఉన్న అన్ని రంగాలతో కూడా కార్యక్రమాలు జరిపిస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు జ్యోతి బస్సు, నగర కోశాధికారి డి.స్టీఫెన్ బాబు నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్, వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ బాధ్యులు దుర్గా ప్రసాద్, కోటేశ్వరరావు, పార్క్ సెక్షన్ బాధ్యులు , వాటర్ సెక్షన్ బాధ్యులు , వెహికల్ డిపో ప్రధాన కార్యదర్శి జలసూత్రం నాగరాజు, నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, ఎం.బుజ్జమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

తిరువూరు ఎఎంసి చైర్‌పర్సన్ అనిత ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా గంపలగూడెం చెందిన రేగళ్ల లక్ష్మి అనిత ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని లక్ష్మీపురం మను గార్డెన్‌లో టిడిపి జిల్లా అధ్యక్ష లు నెట్టెం రఘురామ్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆమెతో, డైరెక్టర్లతో ప్రమాణం చేయించారు. కుక్కడపు నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, అంబినేని చంద్ర శేఖర్ శివ నాగరాజు, బరోతు రాణి, చెడుగొండి సరస్వతి, గోదా సత్యనారా యణ, కుంబగిరి సురేష్, కొలికపోగు బాల, కుర్రా రాధాకుమారి, కూకుల గుంట్ల వెంకట రామకష్ణ, మరకాల కష్ణ కుమారి పల్లె పోగు రాంబాబు పసుపులేటి మాధవరం రేగళ్ల సుజాత షేక్ కరిముల్లా, స్టాలిన్ బాబు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు తాళ్లూరి రామారావు, వై.పుల్ల య్య చౌదరి, రేగళ్ల వీరారెడ్డి, వెదురు వెంకట నర్సిరెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల పాల్గొన్నారు.

ఎంఎల్ఎ కొలికపూడి, జనసేన నేతల గైర్హాజరు

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు టీడీపీ శ్రేణులకు, నాయకులకు షాక్ ఇచ్చారు. తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఎఎం సి) పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే గైర్హాజరు అవటమే దేనికి కారణం. తిరువూరు మండలం లక్ష్మీపురం మను గార్డెన్ లో గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నుండి టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తన తరలివ చ్చినా ఎమ్మెల్యే రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఎంపీ కేశినేని శివనాథ్, టిడిపి జిలా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తిరువూరులోనే ఇంటి వద్దే ఉండి ప్రమాణ స్వీ కారం కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎందుకు రాలేద నేది ఒకరినొకరు అడగటమే హాట్ టాపిక్ అయింది. టిడిపికి చెందిన గంపలగూడెం మండ లంలోని సీనియర్ నాయకులతో సహా జూని యర్ నాయకులు కూడా ఆమండల పర్యటనకు ఎమ్మెల్యే వెళ్ళినప్పుడు హాజరుకావట్లేదు కాబట్టి అందుకే ఆయన ప్రమాణ స్వీకారంకు రాలేదని పలువురు చర్చించుకున్నారు.

జనసేన నేతల డుమ్మా

మరొకపక్క ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే కాకుండా జనసేన పార్టీ నేతల కూడా డుమ్మాకొట్టారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ నేత లకు ఆహ్వానం పంపనందునే రాలేదని ఆపార్టీకి చెందిన కార్యకర్తలు తెలిపారు. దీంతో కూటమిలో లుకలుకలు ప్రారంభమయ్యాయి.

ఎల్ఐసి, బ్యాంకు ఉద్యోగుల నిరసన



విజయవాడలో నిరసన ప్రదర్శన చేస్తున్న ఎల్ఐసి బ్యాంకు ఉద్యోగులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రికసమ్మెను జయప్రదంచేయాలని కోరుతూ ఎల్ఐసి - బ్యాంకు ఉద్యోగులు కలసి బీసెంటు రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వద్ద గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం సహాయ కార్యదర్శి సి.హెచ్.కళాధర్ మాట్లాడుతూ ఎల్ఐసిలో వెంటనే రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, ప్రతిపాదిత లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. ఇన్సూరెన్స్ రంగ ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమంఘం ఎఐబిఇఎ నాయకులు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకుల ప్రయివేటీకరణ విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాస్, ఎం.పి. గోరర్ధన్, కృష్ణ సాయి ప్రసాద్, ఎస్.వి.రమణ, పలువురు బ్యాంకు, ఎల్ఐసి ఉద్యోగులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా సిఐటియు నాయకులు పారా ఎలకమ్మ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ టిడివి కృష్ణారావుకు సమ్మె నోటీసు నోటీసును అందజేశారు.



ఇంటివద్ద వృద్ధులు, వికలాంగులకు రేషన్ అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో అశోక్ నగర్, కాకాని నగర్‌లో 65 సంవత్సరాల పైబడిన వృద్ధురాలికి, వికలాంగులకు రేషన్ కార్డు దారులకు. నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ గురువారం రేషన్ పంపిణీ చేశారు. ఈ నెల 26 నుంచి 30 వ తేదీ లోపు జులై నెలకు సంబంధించిన రేషన్ పంపిణీ చేస్తున్నట్లు ఆర్‌డిఒ కె.బాలకృష్ణ, నందిగామ తహశీల్దార్ సురేష్ బాబు, సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహశీల్దార్ రమణమూర్తి రెడ్డి తెలిపారు.

బండారుపల్లి శ్రీనివాసరావు 13వ వర్ధంతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : బండారుపల్లి శ్రీనివాసరావు 13వ వర్ధంతి సందర్భంగా విస్సన్నపేట మండలం కలగర గ్రామ శివారు లక్ష్మీపురంలో ఆయన స్తూపం వద్ద సిపిఎం జెండాను గురువారం సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు ఎగర వేశారు. బండారుపల్లి శ్రీనివాసరావు సిపిఎంలో రైతు సంఘం నాయకుడిగా ప్రజా ఉద్యమాలు అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన లేకపోవడం ఆ గ్రామానికే కాదు మండల ఉద్యమంలోనే తీరంలోటేనని నాగరాజు అన్నారు.వారికుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేత

ప్రజాశక్తి నందిగామ : నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా సంస్థ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు కార్యక్రమాన్ని నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కష్ణ కుమారి ట్యాబ్ ల పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు, ఏఈ ఫణి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కొట్టె బద్రి, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కనుమూరు పిఎసిఎస్‌లో రుణాలు వంద శాతం రికవరీ

ప్రజాశక్తి - గంపలగూడెం : కనుమూరు పిఎసిఎస్ నుండి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 1252 మంది రైతులకు 20 కోట్ల 52 లక్షల 71వేల రుణాలిచ్చి, తిరిగి అదే ఏడాది 100శాతం రికవరీ చేసినట్లు ఆ పిఎసిఎస్ సిఇఒ ఎస్‌కె ఉస్మాన్ తెలిపారు. ఈ విషయమై వసూళ్లకు సంబంధించిన అధికారులను స్థానిక కేడీసీసీ బ్యాంకులో చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాస రావు అభినందించారు. 100శాతం రుణాల రికవరీకి సంబంధించిన సర్టిఫికెట్‌ను ఉస్మానుకు మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కొండయ్య, పిఐసి అబ్దుల్ సలీం, సిబ్బంది సహకరించారు. రుణాల చెల్లింపు సకాలంలో జరిగినందున రైతులకు ఉస్మాన్ కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని కొనకంచి గ్రామంలో పెనుగంచిప్రోలు పోలీసు వారు దాడి చేశారు. ఎస్సై రమేష్‌కి అర్జున్ మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారని సమాచారంతో పేకాట శిబిరంపై తమ సిబ్బందితో కలిసి దాడి చేశామని తెలిపారు. రూ.6వేలు నగదు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కౌలు రైతుల గోడు పట్టదా..?



ప్రజాశక్తి-గన్నవరం: కూటమి ప్రభుత్వం కౌలు రైతులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ పంటలను సాగు చేయడంలో కౌలు రైతులే అధిక శాతం ఉన్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా, ప్రభుత్వ పరంగా వారికి ఎలాంటి పథకాలు వర్తించడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు ప్రకటించిన పెట్టుబడి సాయం 20 వేల రూపాయలను కౌలు రైతులకు వర్తింప చేయకపోవడంతో వారు ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభించడానికి నానా అవస్థలు పడుతున్నారు. పెట్టుబడి సాయం కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి నోట్లు రాసి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలో 65 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. దీనిలో 80 శాతం కౌలు రైతులు వ్యవసాయం సాగిస్తున్నారు. సీజన్ ప్రారంభం కాగానే రైతుకు డబ్బులు అవసరమవుతుంది. బ్యాంకులు రుణాలు ఇస్తే సరేసరి లేనియెడల ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం రైతుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పాలి. అలాంటిది ఈ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరు పెట్టినా ఇంతవరకు రైతు ఖాతాలో రూపాయి జమ కాలేదని చెబుతున్నారు. భూమి ఉన్న వాళ్లకు అన్నదాత సుఖీభవ వస్తుందని అయితే భూమిలేని కౌలుదారులకు, ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే కార్యక్రమం చేపట్టాలన్నారు. లేకుంటే వ్యవసాయం ఎలా చేయాలని కౌలుదారులు ప్రశ్నిస్తున్నారు.దుక్కులు దున్నడం, నారులు పోయడం, నాట్లు నుంచి వరిపైరులో ఎరువులు, కలు వేసిన నాటి నుంచి పులు తీయడం, పై మందులు కొట్టడం లాంటి, పనులు చేసి వాతావరణం అనుకూలంగా ఉంటే తప్ప పండిన పంట కోత దశకు చేరుకోదు. అయితే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలోనూ ప్రభుత్వం వెనుకబడింది. రైతులు సంతకం పెడితేనే కౌలు కార్డు ఇస్తామని మెలిక పెట్టడంతో చాలామందికి కార్డులు రాకుండా పోయిన పరిస్థితి ఉంది. కౌలు దారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. కార్డులు లేకుండా ప్రభుత్వ పథకాలు ఎలా పొందాలని వారు ప్రశ్నిస్తున్నారు. సాగులో ఎకరానికి పెట్టుబడి 20 వేలకు పైగా ఖర్చు అవుతుందని కౌలురైతులు చెబుతున్నారు. వ్యవ సాయ భూములున్న రైతులు దేశ, విదేశాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న రైతుల పేర రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం పేరుతో వారి ఖాతాలో డబ్బు వేస్తుంది. నిజంగా వ్యవసాయం చేస్తున్న కౌలు దారులకు ఏ ప్రయోజనం కల్పించడం లేదని విమర్శిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో సాగు ఖర్చులు పెరిగిపోతున్నాయి. గతంలో ఎకరానికి 15 వేల నుంచి 16 వేల రూపాయలు పెట్టుబడి అయితే ప్రస్తుతం అది 25 వేలకు చేరింది. కుటుంబ సభ్యులు సొంతంగా పొలం చేసుకుంటే 5000 తగ్గుతుంది. లేదంటే మొత్తం 25000 పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. పంట సక్రమంగా చేతికి వస్తే పెట్టుబడి ఖర్చులు మిగులుతాయి. లేదంటే అప్పులు బాధలు తప్పవు. ప్రభుత్వం పథకాల ద్వారా ఆదుకుంటే కొంత పెట్టుబడి తగ్గి మేలు జరుగుతుంది. తక్కువ వడ్డీ రేటుకు అప్పులు అందుతాయి. రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి కౌలు గుర్తింపు కార్డులను అందించాల్సిన అవసరం ఉంది. గుర్తింపు కార్డుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సహాయం అందించాలని కౌలు రైతులు కోరు తున్నారు.

కౌలుదారులకూ పెట్టుబడి సాయం ఇవ్వాలి

కైలే ఏసుదాసు, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి

వ్యవసాయ పంటలను పండిస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం సొంత భూమి ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తున్నారు. అదే విధంగా కౌలు గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులకు పెట్టుబడి సహాయం ఎకరానికి 20 వేల రూపాయలు అందజేయాలి. పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో అప్పుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. పెట్టుబడి సాయంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతోంది.

అధ్వానంగా రోడ్లు

ప్రజాశక్తి-మొవ్వ: అవురుపూడి ఇందిరమ్మ కాలనీలో రోడ్లు సరిలేక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఇందిరమ్మ కాలనీ లో రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు ఇంకా పరిపూర్ణంగా ఏర్పడలేదు. వర్షాకాలం వస్తే డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు సంవత్సరాల తరబడి అనేక ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు అనేక వినతులు ఇచ్చిన బుట్ట దాఖలు చేస్తున్నారు. కాలనీలో శాంక్షన్ అయిన రోడ్లు కూడా నిర్మించక పోవటం పాలకవర్గాల దుర్మార్గంగా ఉంది.



వర్షాకాలం వస్తే కాలనీ పరిస్థితి ఎంత అస్తవ్యస్తంగా ఉంటుందో అధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలిసి కూడా పట్టించుకోకపోవడం ప్రజల పట్ల ఏమాత్రం శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది.కావున వెంటనే గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో ఉన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని కాలనీవాసులు లక్ష్మి, పావని, అశోక్, నాగరాజు, శ్రీను, కోటేశ్వరరావు, నాంచారమ్మ, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

సమ్మె నోటీసు అందజేత


ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎమ్‌ఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు



పెంచాలని, మున్సిపల్ కార్మికులందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాల అమలయ్యేలా చూడాలని, గత 17 రోజుల సమ్మె హామీల అమలు, కార్మిక సమస్యల పరిష్కారానికి జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులంతా హాజరవుతున్నందున మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు చుక్కాకుల బుల్లెమ్మ, కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి దుర్గా ప్రసన్నుడు, ఎర్రంశెట్టి విజయ, బట్రాజు సుబ్బారావు, కోసూరు శ్రీనివాసరావు, కోసూరు నాంచారయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి ఈశ్వరరావు, మోదమూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు ఎంఎల్‌ఏ నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల: తాతినేని సూర్యనారాయణ మంచి వ్యక్తి అని, ఆయన గ్రామాభివృద్ధి తనవంతుగా సహకారం అందించారని, పాల ఉత్పత్తిదారుల సంఘంలో విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నారని, ఆయన మరణం తీరనిలోటని



పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో సూర్యనారాయణ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతుగా సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తాతినేని రమేష్, తాతినేని సాయి దత్త, కొడాలి కోటేశ్వరావు, టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో గురువారం గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జూలై నెల 10వ తారీఖు వరకు 15 రోజులు పాటు జరిగే ఈశిబిరాలలో మండలంలోని ఆయా ప్రాంతాల్లోని 6,500 మూగజీవాల కాపరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ దివాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, సిబ్బంది అజయ్, శ్యామ్, శీను, ఆంజనేయులు, గొర్రెలు మరియు మేకల సంఘం అధ్యక్షుడు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణమూర్తి సంస్మరణ సభ

ప్రజాశక్తి-మొవ్వ: సిపిఎం సీనియర్ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి సంస్మరణ సభ 27వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు మొవ్వ మండలం వేములమడ గ్రామంలో నిర్వహించనున్నట్లు వేములమడ శాఖ కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం, మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో వాసవి క్లబ్ గన్నవరం మిత్ర వారి ఆధ్వర్యం లో గురువారం మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు. మండల విద్యాశాఖ అధికారి -2కమల మాట్లాడుతూ వికలాంగ విద్యార్థుల అభివద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గన్నవరం మిత్ర ప్రెసిడెంట్ కందగడ్డల నాగ రాము, సెక్రటరీ మదుపల్లి విద్య సాగర్, ట్రెజరర్ తిరువీధుల పథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'రంగస్థల కళాకారులకు పింఛను పెంచాలి'

ప్రజాశక్తి-కోడూరు: రంగస్థల కళాకారులను గుర్తించి వారికి ఇచ్చే పెన్షన్ డబ్బులు పెంచాలని కోడూరు మండలం డిప్యూటీ తాసిల్దార్ సౌజన్య కిరణ్మయి కు గురువారం రంగస్థల కళాకారుడు లంకె వెంకటస్వామి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరి కథా గాయకునిగా ఎన్నో వేల కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 2001లో తొలిసారిగా 300 రూపాయలు పెన్షన్ ప్రతినెలా అందించేవారని, అప్పటి నుండి పలు దఫాలుగా పెంచుకుంటూ ప్రస్తుతం 4 వేల రూపాయలు మంజూరు చేస్తున్నారిన తెలిపారు. ఈ డబ్బులు కనీసం వైద్య ఖర్చులు నిమిత్తం కూడా సరిపోవడం లేదని, రంగస్థల కళాకారులను గుర్తించి పెన్షన్‌ను 6 వేలకు పెంచాలని కోరారు.

న్యాయ సేవల శిబిరం విజయవంతానికి కృషి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28న శనివారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే నూతన పోకడల న్యాయ సేవల శిబిరాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య సూచించారు. గురువారం నగరంలోని



న్యాయస్థానాల సముదాయంలోని న్యాయ సేవా సదన్‌లో సీనియర్ సివిల్ జడ్జ్ నూతన పోకడల న్యాయ సేవల శిబిరం ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు నిర్వహిస్తున్న ఈ శిబిరంలో న్యాయశాఖకు సంబంధించి రెండు పథకాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందులో బాల బాలికలకు సంబంధించి అందించే న్యాయ సేవలు, గంజాయి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందించే న్యాయ సేవలపై వివరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు తమవంతుగా ఏమేమి కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్నాయో ప్రజలలోకి తీసుకెళ్లి సమస్యల పట్ల అవగాహన కలిగించాలన్నారు. అప్పుడే అర్హులైన వారు లబ్ధి పొంది ఆ సమస్య నుండి బయటపడతారన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు తెలియజేస్తే వారిలో నమ్మకం కుదిరి వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని భావించి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటువంటి శిబిరాన్ని ఇటీవలే మొవ్వ మండలంలో కూడా నిర్వహించామన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పేద ప్రజలకు ఉచితంగా న్యాయసహాయాన్ని అందించడంతోపాటు ఉచితంగా న్యాయ సలహాలను ఇస్తుందన్నారు. ఈ శిబిరంలో ప్రజలందరూ విరివిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డిఆర్డిఎ పీడీ హరిహరనాథ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమం కింద గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంపై జిల్లా పంచాయితీ, మహిళా అభివద్ధి శిశు సంక్షేమం, వైద్య, విద్య, ఆర్డబ్ల్యూఎస్, గ్రామ వార్డు సచివాలయాలు తదితర శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, స్థిరమైన గ్రామీణ సమాజాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంపిక చేయబడిన 54 పంచాయితీలలోని గ్రామాలలో అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, ప్రార్థన మందిరాలు తదితర ప్రజా ప్రదేశాల వద్ద మరుగుదొడ్లు ఇతర వసతుల ఏర్పాట్లు ఉండాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సందర్శించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.త్వరలో కేంద్ర బందం జిల్లాలోని ఆయా గ్రామాలలో పర్యటించి సర్వే చేసిన వివరాల ఆధారంగా ర్యాంకులు ఇస్తారని, మంచి ర్యాంకులు సాధించేందుకు సమన్వయంతో అధికారులు శాయశక్తుల కషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఓ జె అరుణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డీఈఓ పీవీజే రామారావు, డిప్యూటీ జెడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానంద, డీఎల్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



సీటు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు

జడ్‌పి బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధి లో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి గత 10 వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థినీలలో నలుగురు ట్రిపుల్ ఐటీ సీటులను సాధించారు. దేవరకొండ.జ్యోత్స్న (నూజివీడు ట్రిపుల్ ఐటీ), చట్టు.వెంకట భార్గవి. (ఒంగోలు ట్రిపుల్ ఐటీ), బండి యశ్విని నూజివీడు ట్రిపుల్ ఐటీ), ఎం నాగ మనస్విని (ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ) కు ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి హేమలత ఆ నలుగురు విద్యార్థులను తల్లి దండ్రులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయస్ఫూర్తి తో ఉన్నత స్థాయిలో చేరుకునేందుకు ఇది సువర్ణావకాశం అన్నారు. ఎస్ఎంసి ఛైర్ పర్సన్ ఎస్ కె బాజ్ బీ, వైస్ ఛైర్మన్ సురేష్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో పశు సంవర్ధకశాఖ వారు చేపట్టిన నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకలు, గొర్రెలలో వచ్చే నట్టల నివారణకు పశుసంవర్ధకశాఖ వైద్య బందం ఇచ్చే సలహాలు, సూచినలు పాటిస్తూ తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నట్టల నివారణ మందులను మేకలకు, గొర్రెలకు వేశారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ తులసి, కాంపౌండర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు మండలం వావిలాల, చింతలపాడు గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ వైద్యులు గొర్రెలకు, మేకలకు నట్టల మందు తాగించారు. నట్టల మందు వల్ల జీవాల, వాటి పిల్లల మరణాలు నివారించబడతాయని డాక్టర్లు అభిలాష్, టి.శ్వేతా తెలిపారు. పిల్లలు అధిక బరువుతో జన్మిస్తాయని, జీవాల్లో పాలు మాంసం, ఉన్ని, దిగుబడి పెరుగుతుందన్నారు. త్వరి తగతిన బరువు పెరిగి ఆరోగ్యంగా, బలంగా, చురుకుగా ఉండి, వ్యాధిని తట్టుకునే శక్తి పొందుతాయని చెప్పారు. ఈకార్యక్రమంలో వావిలాల సర్పంచ్. అలవాల రాధ, గొర్రెల, మేకల సంఘం అధ్యక్షులు రాజవరపు నరసింహులు, కార్యద ర్శి దంతలపల్లి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఎం.గోపాలకృష్ణ, శ్రీనివాస్, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

కొండపల్లి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లకు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ప్రథమ మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్‌కు సిఐటియు ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని, కార్మికులతో గతంలోనూ భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని, మున్సిపల్ కార్మికులే మా కుటుంబ సభ్యులు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీను, కౌన్సిలర్లు చనుమోలు నారాయణ, పులిదాస్‌కు మున్సిపల్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మేస్త్రి వాసు, శ్రీను, మధు, వర్కర్స్ యూనియన్ నాయకులు బి దేవుళ్ళు, బి రమణ పాల్గొన్నారు.

తిరువూరు కౌన్సిల్లో వాదోపవాదాలు

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత కొలికపోగు నిర్మల అధ్యక్షతన గురువారం జరిగిన తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం కాల్వల పూడిక తీత అంశాలపై వాడివేడిగా జరిగింది. ఈ అంశంపై గురువారం టిడిపి, వైసిపి సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా హాజరైన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సమక్షంలో కౌన్సిల్ నిర్వహించారు. వైసిపి పాలనలోనే తిరువూరు నగర పంచాయతీలో అవినీతి జరిగిందని టిడిపి కౌన్సిలర్ షేక్ హుస్సేన్ ఆరోపించగా, తమ పాలనలో కాదంటూ వైసిపి కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు ఆరోపణలతో మొదలైంది. దీంతో ఇరు పార్టీలకు చెందిన కొంతమంది కౌన్సిలర్లు కూడా మాట్లాడటంతో సమావేశం కొద్దిసేపు వివాదం చోటుసుకుంది. పట్టణంలోని 20 వార్డుల్లో డ్రైనేజీ పూడిక తీత పనులకు గానూ రూ.25 లక్షలు సాధారణ నిధులు మంజూరు చేసే ప్రతి పాదన అంశంపై పరసా శ్రీనివాసరావుతో పాటు తంగిరాల వెంకటరడ్డి అభ్యంతరం తెలిపారు. మొత్తం 20 వార్డులకు రూ.5 లక్షలు సరిపోతాయన్నారు. రూ 25 లక్షలు అవినీతిమయం అవటం తప్ప ప్రజా ఆరోగ్యానికి ప్రయోజనం ఉండదని శ్రీనివాసరావు, వెంకట రెడ్డి స్పష్టం చేశారు. కచ్చా డ్రైన్ ల పూడిక తీత పేరుతో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు ఇదొక పన్నాగమని, ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని ఎమ్మెల్యేతో అన్నారు. అయితే హుస్సేన్‌తో పాటు మరో కౌన్సిలర్ నాల్లా సురేంద్ర వైసీపీ సభ్యుల ఆరోపణను తిప్పి



కొట్టారు. వర్షాకాలం లో 20 వార్డులలోని అనేక ప్రాంతాల్లో కాలువలను పూడిపోయి ఉన్నాయ ని, వాటిని పూడిక తీయించేందుకు నిధులు కేటా యిస్తుంటే అడ్డుకుంటారా అంటూ ప్రశ్నించారు. నాలుగేళ్ల అవినీతి పాలన చేసింది మీరెనని టిడిపి టిడిపి సభ్యులు తెలపడంతో వైసీపీ సభ్యులు 2014- 2019 టిడిపి పాలనలో అంతా అవినీతే చేశారని ఎదురు దాడి చేశారు. దీనితో సమావేశం గందరగోళంగా మారడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఈఆరోపణలు, ప్రత్యారోపణ లు కాకుండా తిరువూరు పట్టణ అభివద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కషి చేద్దామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో జులై నెలంతా పారిశు ధ్య పనులను రోజుకొక వార్డులో చేపట్టి క్లీన్ తిరువూరుగా తీర్చిదిద్దు దామని ఎమ్మెల్యే కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజురుకు మంత్రి నారాయణ దృష్టికి తీసుకు వెళ్లగా రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ మనోజ, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీకి ఐలా షేర్ చెల్లింపు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పారిశ్రామిక వాడ నుంచి కొండపల్లి పురపాలక సంఘానికి చెల్లించాల్సిన 35 శాతం షేర్‌ను గురువారం ఐలా ప్రతినిధులు కొండపల్లి పారిశ్రామిక వాడ ఐలా కార్యదర్శి కృష్ణారెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ ఛైర్మన్, సిహెచ్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు 80 లక్షల 61 వేల 55 రూపాయల చెక్కును అందజేశారు. ఏప్రిల్ 2023 నుంచి 31 జనవరి 2025 వరకు 35 శాతం షేర్‌ను చెల్లించారు. కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యంత కీలకమైన పన్నులు మున్సిపల్ అభివృద్ధికి కృతనిశ్చయంతో పని చేస్తున్న నూతన పాలక వర్గానికి ఉపయోగపడనున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలపై పాలకవర్గం దృష్టి పెట్టింది. అందులో భాగంగా కొండపల్లి పారిశ్రామిక వాడ నుండి రావాల్సిన పన్ను బకాయిలను ఐలా ప్రతినిధులు మున్సిపల్ అధికారులకు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ చనుమోలు నారాయణ, ఐలా ప్రతినిధి భాస్కర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్‌కు ఎంఎల్ఎ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - నందిగామ : దేశంలో ఎక్కడ నిర్మించని మ్యాజిక్ డ్రైన్ ను జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీ రామ రాజగోపాల్ గురువారం ప్రారంభించారు. నందిగామ మండలం సోమవరం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదించటం తద్వారా మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టటం అభినందనీయమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి ఎంపికైన సోమవరం గ్రామంలో జరుగుతున్న పనులను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, పలు జిల్లాల పీడీలతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ పరిశీలించారు. నిర్మాణాం పనులు ఎంత ఖర్చు అయ్యే వివరాలు అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మ్యాజిక్.డైన్.పైలెట్ ప్రాజెక్టుగా సోమవరం ఎంపిక తెలిపారు, సిమెంట్ కాలువ నిర్మాణానికి లక్షల రూపాయల ఖర్చవుతుందని, మ్యాజిక్ డ్రైన్ మూడు దశల్లో 100 మీటర్ల కు 90 వేల నుండి లక్ష రూపాయల ఖర్చు అవ్వటంతో పాటు ప్రతి 50 మీటర్ల కాలవ మధ్యన ఇంకుడు గుంట తో నిర్మాణాం పనులు జరుగుతున్నాయని తెలిపారు. సిమెంట్ కాలవ ఖర్చు కన్నా చాలా తక్కువ ఖర్చు పాటు ప్రజలకు ఉపయోగ కరంగా మ్యాజిక్ డైన్ నిర్మాణం పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్, అడిషనల్ కమిషనర్ శివప్రసాద్ జాయింట్ కమిషనర్ సునీత, చీఫ్ కంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్, ఎన్టీఆర్ జిల్లా డ్వామా పీడీ. రాము, 26 జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో శరత్ బాబు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



సోమవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ శ్రీ రామ రాజగోపాల్

ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు, షూ విడుదల చేయాలి

ప్రజాశక్తి - నందిగామ : ప్రభుత్వ పాఠశాలలో టెక్స్ట్ బుక్స్ యూనిఫాం అండ్ షూస్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నందిగామ తహశీల్దార్‌కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ నందిగామ డివిజన్‌లో ఉన్న జూనియర్ కాలేజీ, ప్రభుత్వం పాఠశాలలో టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్ అండ్ షూస్ విడుదల చేయాలన్నారు. స్కూల్ ప్రారంభించి దాదాపు 15 రోజు అవుతున్న ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు అందలేదన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెస్ట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ కాజు,షేక్ హసన్,అశోక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారు సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉద్యోగోన్నతి పొందిన ప్రిన్సిపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసిన సొంగ సరళ కుమారి ఉద్యో గోన్నతిపై కృష్ణాజిల్లా డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్‌గా సరళ కుమారి ఇంటర్ విద్యార్థులను సన్మార్గంలో నడిపారని, ఇంటర్లో మంచి ఫలితాలు రావడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

వారాహిదేవీ నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ సన్నిధిలో విశ్వావసు నామ సంవత్సర వారాహి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి.గురువారం నుంచి జూలై 4 వరకు 9 తొమ్మిది రోజులు జరిగే ఈ గుప్త నవరాత్రులు ప్రారంభపూజలలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె.శీనానాయక్ దంపతులు పాల్గొన్నారు. తొలి రోజున ఉదయం విఘ్నేశ్వరపూజ, రుత్విక్ వరుణ, పుణ్యాహ వచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ పాల్గొన్నారు.

టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు టిబీ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ ఓ . మాధవి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివప్రసాద్, వైద్యులు, కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

5న లోక్ అదాలత్

ప్రజాశక్తి - మైలవరం : జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మైలవరం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శైలజ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని గురువారం కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, కక్షిదారులు, న్యాయ వాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదా రులు, సమయం డబ్బు వధా కాకుండా లోక్ అదాలత్లో తమ వివాదాలను పరిష్క రించు కోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్, మనోవర్తి, సివిల్, బ్యాంకు కేసులు పరిష్కారం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం అధ్యక్షుడుగా వంశీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా గుంటక వంశీ కృష్ణారెడ్డి (చింటూ) నియామకమయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.



మోడీ పాలనలో ప్రజాస్వామ్యంపై దాడి

మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: నేడు దేశంలో మోడీ నియంతత్వ పోకడల వల్ల ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం బుట్టాయిపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో 'ఎమర్జెన్సీ నాడు నేడు' అనే అంశంపై సదస్సు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ తనకు ఎదురులేదని నిరూపించుకోవడానికి ఎమర్జెన్సీ విధిస్తే నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ భారతదేశాన్ని హిందువులు, ముస్లింలు ప్రాతిపదికన ప్రజల్లో విభజన తీసుకురావడానికి నిరంకుశ విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వాళ్లను ఉపా చట్టం కింద జైల్లో పెడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజలను చైతన్య పరుస్తున్న గౌరీ లంకేష్, నరేంద్ర దంబుల్కర్, గోవింద పనసరే తదితరులను ఆర్‌ఎస్‌ఎస్ ముష్కరులు చంపేశారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వాళ్లకు కోర్టులో బెయిల్ ఇచ్చినా కేంద్ర మంత్రి అమిత్ షా సుప్రీంకోర్టు న్యాయమూర్తులను అత్యవసరంగా సమావేశపరిచి బెయిల్ రద్దు చేయించి ప్రొఫెసర్ సాయిబాబాను జైలులో మగ్గిపోయేలా చేశారన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రభుత్వ వ్యవస్థలను గౌరవిస్తున్నామంటూ పైకి చెబుతున్న కేంద్ర ప్రభుత్వం తన చేతలతో ఈ దేశంలో అరాచకాలు సృష్టించడానికి అనేక రకాలుగా వ్యూహరచన చేస్తుందన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాంగ సవరణలకు పాల్పడుతుందన్నారు. అంతిమంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న హింస ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజల మధ్య తెగల పేరుతో చిచ్చు పెట్టడమేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఎక్కడ ఏ విధంగా చిచ్చు పెట్టాలో ఆ విధంగా క్రియాశీల రాజకీయాలు నడుపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ప్రజా సంఘాల నేతృత్వంలో జరిగే పోరాటాలే శరణమన్నారు. సదస్సుకు సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు బూర సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

ఎంఎల్‌ఎ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ పుట్టినరోజు వేడుకలు టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బచ్చు వెంకట్‌నాథ్, బచ్చు రఘునాథప్రసాద్, చందన నరసింహారావు, ఎలవర్తి చిన్న, మెగావత్ గోపి తదితరులు పాల్గొన్నారు. **గూడూరు:** పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ జన్మదినం సందర్భంగా గూడూరు ప్రధాన సెంటర్లో శీలం ధనరాజ్ ఏర్పాటుచేసిన భారీ కేక్ ను డిసి చైర్మన్ పోతన స్వామి, కూటమి నాయకులు ఎన్ ఏ బేగ్, కోలపల్లి రజిని, మాజీ సర్పంచ్ పోతన రామోజీ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ డైరెక్టర్ బేతాళ స్వామి, బచ్చుల రామాంజనేయులు, పొలాగని గోపాల రావు, బచ్చుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధితో ఆర్థిక సమృద్ధి

ప్రజాశక్తి-ఘంటసాల: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక సమృద్ధి పొందాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం ఘంటసాల మండలం చిట్టూర్పులో టీడీపీ నాయకులు గుత్తికొండ వరప్రసాద్ - గ్రామ ఉప సర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుట్ట గొడుగుల ఉత్పత్తి శిక్షణ శిబిరాన్ని వెంకట్రామ్ సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మహిళలకు పట్టాభి మెమోరియల్ గ్రామీణ అభివద్ధి సంస్థ, యూనియన్ బ్యాంకు సంయుక్త సహకారంతో గుత్తికొండ వరప్రసాద్ - రాజ్యలక్ష్మి దంపతులు క్రమం తప్పకుండా జీవన ఉపాధి శిక్షణ శిబిరాలు నిర్వహించటం శుభ పరిణామం అన్నారు. మహిళలు ఇలాంటి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, సీనియర్ నాయకులు బండి పరాత్పరరావు, కొండవీటి శ్రీనివాసరావు, ట్రైనర్ బాలస్వామి, శిక్షణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడివాడ: లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అలా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు విద్యార్థులకు సూచించారు. గురువారం రాజేంద్రనగర్‌లోని పలు కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన, మత్తు పదార్థాలు, కాల్ మనీ తదితర అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు. అలాగే డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారిపై పోలీస్ కేసులు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తారని, విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. ఎట్టి



పరిస్థితుల్లోనూ కాల్ ఈజీ మనీకి అలవాటు పడి యాప్‌లు, లింకులు క్లిక్ చేయవద్దన్నారు. సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930, 112 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎఎస్ఐ రత్నరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడి సాధించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: రైతులు పంటల్లో అధిక దిగుబడిని సాధించడానికి నైపుణ్యం తో పాటు వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రీదేవి అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి మానసతో కలసి గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వరి నాట్లు వేసిన పొలాలను పరిశీలించారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను గురించి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు అందించారు. సాగు విషయంలో రైతులకు ఏవైనా సమస్యలు ఉన్న యెడల తమ దష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం వారు రైతులకు అందించే అన్ని సబ్సిడీ పథకాలను, రాయితీపై విత్తనాలను తమ శాఖ ద్వారా అందిస్తామన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం జూన్ నెల నుంచి ఫిబ్రవరి నెల వరకు కొనసాగుతుందని తెలిపారు.ప్రతి మంగళ బుధవారాలలో మండలంలోని ఒక్కొక్క గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తామని తెలిపారు. వేసవిలో మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని వాటి ఆధారంగా ఎరువులు వాడాలని తెలిపారు. పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని, ఏ సమయంలో ఏ ఎరువులు వాడాలో, నత్రజని భాస్వరం ప్రకాష్ మొదలైన ఎరువులు భూమి ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని వాడాలన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. నారుమడులు ఎదుగుదల నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.

మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 16న సముద్రంలో చేపల వేటకు వెళ్లి కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద ప్రమాదవశాత్తు బోటు నుంచి సముద్రంలో జారిపడి మృతిచెందిన నాగాయలంక మండలానికి చెందిన నాగిడి రాము, తమ్ము పోతురాజుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్షణమే అందించే విధంగా చర్యలు చేపట్టాలని టిడిపి నాయకులు, ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లక్కనం నాగాంజనేయులు విజ్ఞప్తి చేశారు. గురువారం అవనిగడ్డ మత్స్య శాఖ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిహారం పొందేందుకు అవసరమైన అన్ని పత్రాలు స్వీకరించేందుకు మృతుల కుటుంబాలకు అధికారులు సహకరించాలన్నారు.

కనకదుర్గ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ పుట్టినరోజు వేడుకలను శ్రీకాకుళం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సుగ్గన పవన్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని యానాదుల కాలనీలో పుట్టినరోజు కేకును గ్రామ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరగిరి నాగిని, జనసేన నాయకులు పవన్ కట్ చేసి ఎస్‌టి కుటుంబాల వారికి అందజేశారు.

గ్రంథాలయ సెస్సు చెల్లించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో పెండింగ్లో ఉన్న గ్రంథాలయ సెస్సును వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం సంయుక్త కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుండి 40 కోట్ల రూపాయల మేరకు గ్రంథాలయ సెస్సు వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 31 కోట్ల రూపాయలు వసూలు అయిందని, అందులో సర్వీస్ ఛార్జీలు పోగా 15 కోట్ల రూపాయలకు గాను 5.70 కోట్ల రూపాయలను చెల్లించారని, మిగిలిన గ్రంథాలయ సెస్సు బకాయిలను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులు వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాడిగడప మున్సిపాలిటీలో అత్యధికంగా 1.56 కోట్ల రూపాయలు గ్రంథాలయ సెస్సు చెల్లించాల్సి ఉందన్నారు. అనంతరం సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రంథాలయ సంస్థకు మంజూరైన బడ్జెట్లో 10.21 కోట్ల రూపాయల మేరకు వివిధ పద్దులకు మంజూరైన సొమ్ము ఖర్చుచేయుటకు సంస్థ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారికి పంపబడిన బడ్జెట్ కు లోబడి జిల్లా గ్రంథాలయ సంస్థలో వివిధ పద్దులకు ఇప్పటివరకు కార్యదర్శిచే ఖర్చు చేయబడిన దాదాపు 4.37 కోట్ల రూపాయలను సభ్యులు ఆమోదం తెలిపారు.

అధునాతన వాహనాలతో ప్రమాదాలు నివారణ

ఏలూరు రేంజ్ ఐజి పి.అశోక్‌కుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రహదారి ప్రమాదాల నివారణకు అధునాతన సాంకేతిక వాహనాలను వినియోగించనున్నామని ఏలూరు రేంజ్ ఐజిపి జివిజి అశోక్‌కుమార్ తెలిపారు. వేగంగా పెరుగుతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి, రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే నేపథ్యంలో ప్రభుత్వం కృష్ణాజిల్లా పోలీస్ శాఖకు ఇచ్చిన 6 నూతన ద్విచక్ర వాహనాలను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏలూరు రేంజ్ ఐజిపి అశోక్ కుమార్, ఎస్‌పి ఆర్.గంగాధరరావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజిపి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అదునాతన సాంకేతికతో కూడిన వాహనాలు పోలీస్ శాఖకు ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ కి కేటాయించిన ఈ వాహనాల ద్వారా ట్రాఫిక్ రెగ్యులేట్ చేయడమే కాక సుదూర ప్రాంతాలను సైతం సులభంగా చేరుకునే వీలు ఈ ద్వి చక్ర వాహనాల ద్వారా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ రెగ్యులేషన్ విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు, ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడుతున్న ప్రదేశాలలో వీటి ద్వారా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడటం వీలవుతుందన్నారు. ఈ ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు మరింత వేగవంతంగా స్పందించే అవకాశాన్ని కల్పిస్తాయని ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఇవి ఉపయోగపడతాయన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ సేఫ్టీ, మరియు ప్రజలకు వేగవంతమైన సేవలందించడానికి ఈ ద్విచక్ర వాహనాలు ఎక్కడైనా త్వరగా చేరుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో, ప్రమాద సంఘటనల సమయంలో తక్షణ చర్యలు తీసుకోవడం, ట్రాఫిక్ జాం సమస్యలు పరిష్కరించడం వంటి అంశాల్లో ఈ వాహనాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని, ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్లలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్లి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తాయన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హేల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ వి.వి.నాయుడు, అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్‌కుమార్, రవికుమార్, రవి కిరణ్, రాఘవయ్య పాల్గొన్నారు.



ఆషాడ్ శుభ లాభ్‌ను ప్రారంభిస్తున్న మోడల్స్

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆషాఢ శుభ్ లాభ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: విజయవాడ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ఆషాడం సందర్భంగా ఆఫర్లను ప్రకటించామని షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం తెలిపారు. గురువారం బందర్ రోడ్డ్ లోని మలబార్ షోరూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆషాడం శుభ లాభే సందర్భంగా గోల్డ్, ప్రిష్యా, అన్ కట్, జ్యూయలరీలో వాల్యు ఎడిషన్ లో ఫ్లాట్ 30శాతం తగ్గింపు లభిస్తుందన్నారు. డైమండ్స్‌పై అప్ టు 30శాతం శాతం తగ్గింపు ఉంటుందని తెలిపారు. ఈ ఆఫర్ జూలై 26 వరకు ఉందని తెలిపారు. బంగారం, వజ్రాల మార్పిడిపై 100శాతం విలువ అందించడం, పారదర్శక ధర, ధవీకరించబడిన వజ్రాలు, రత్నాలు, జీవితకాల నిర్వహణకు హామీ ఇవ్వడం మరియు నైతిక మూలాల నుండి సేకరించిన బంగారంతో తయారు చేసిన ఆభరణాలు మొదలగునవి ఉన్నాయి. అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం హెడ్ ఆర్జన్ ,సెల్స్ మేనేజర్ సిద్దిక్, గుర్రం శ్రీలక్ష్మి దేవి, సింధు ప్రియ, ప్రదీపిక, లిఖిత రెడ్డి, తులసి తదితరులు పాల్గొన్నారు.

విద్యా మిత్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక భవానిపురం 40వ డివిజన్ ఆకుల రాజేశ్వరరావు మిల్‌రోడ్‌లోని ఎస్‌కెఎస్‌ఆర్ ఎం ఎలిమెంటరీ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యా మిత్ర కిట్ల కింద విద్యార్థులకు, టెస్ట్ బుక్స్, బ్యాగు, షూ, బెల్టు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి విద్యార్థులకు విద్యా మిత్రులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూర్య, ఉపాధ్యాయులు సీత, వైదేహి, సంధ్యా, నూర్జహాన్ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు వైసిపి నాయకులు ఎన్ రమణారెడ్డి, ఎస్. శివరామిరెడ్డి పాల్గొన్నారు

వార్డు, డెటా సెక్రటరీలకు విద్యా శాఖలో ప్రమోషన్లు కల్పించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్రంలోని వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీలు తమకు విద్య అనుబంధ శాఖలలో పదోన్నతికి అవకాశం కల్పించాలనే దృష్టితో, గౌరవ గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేషన్‌ను కనీస అర్హతగా తీసుకుని నియమించబడ్డ ఏకైక కేటగిరీగా వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు ఉన్నామని గుర్తు చేశారు. విద్య అనుబంధ శాఖల అంశాలు ఉన్న పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియలో ఉత్తీర్ణులై నియమితులైన తమను, విద్యావ్యవస్థలో విలీనం చేసి, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, కంప్యూటర్ బోధకులు లేదా కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు అవసరమైన ఇతర శాఖలలో పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కొరత ఉందని పేర్కొంటూ, ఆ లోటును తీర్చడంలో వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లను వినియోగించవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపి డబ్ల్యూఈడిఎస్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మన్నె రాజశేఖర్, విజయవాడ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు, ఇతర గ్రామ వార్డు సచివాలయ నాయకులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్లో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పర్యాటకానికి అనుబంధంగా ఉన్న ఆతిధ్య రంగానికి కూడా ప్రాధాన్యత పెరిగిందని విజయవాడలోని ప్రముఖ హోటళ్ల చెఫ్‌లు పేర్కొన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని చెన్నైస్ అమిర్తా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విజయవాడ క్యాంపస్‌లో హోటలియర్స్ కనెక్ట్ -2025 పేరిట గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని అగ్రశ్రేణి హోటళ్ల చెఫ్‌లు, ఎఫ్‌ఎన్బిలు, హెచ్‌ఆర్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. ఫార్చ్యూన్ మురళి పార్క్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ ఎస్.వి.వి.ప్రసాద్, డివి మానర్ హోటల్ ఎఫ్ అండ్ బి మేనేజర్, ఇన్ఫ్లుయెన్సర్, వెల్నెస్ కోచ్, హెచ్ ఆర్ ప్రత్యూష, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ రంగంలో ఉన్న అవకాశాలు, ముఖ్యంగా ఈ రంగంలో రాణించాలంటే ఉండాల్సిన నైపుణ్యాల గురించి వివరించారు. విద్యార్థులు తమ కోర్సులో భాగంగా నేర్చుకున్న వివిధ అంశాలను ప్రదర్శించారు. ఫ్రూట్ కార్వింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలువురు అతిధులు మాట్లాడుతూ, చెన్నైస్ అమిర్తా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్‌లో



సెమినార్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, సజనాత్మకత కూడా ఎక్కువని తెలిపారు. కళాశాలలో కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చిన వెంటనే వారికి ఉపాధి అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రముఖ హోటల్స్‌లో శిక్షణ ఇప్పించి, వారికి అక్కడే ప్లేస్‌మెంట్‌లు కల్పించడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు 100 శాతం ప్లేసెమెంట్స్ ఉన్నాయని, చదువుకునేటప్పుడు పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తున్నామన్నారు. చెఫ్స్, హౌస్ కీపింగ్, ఫ్రంట్ ఆఫీస్, ఎఫ్ అండ్ బి సర్వీస్ వంటి నాలుగు కోర్స్‌ల డిపార్ట్మెంట్లలో ప్లేసెమెంట్స్ ఇస్తున్నామని, పార్ట్ టైంలో కూడా నాలుగు విభాగాల నుంచి ఎంచుకొని అందులోకి వెళ్తారని పేర్కొన్నారు.



ఎపి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : హర్యానాలోని పంచాకులలో 26 నుండి 30 వరకు జరుగనున్న 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బాలుర విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హో, వి.విజ్ఞానందరెడ్డి (అనంతపురం), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగ వెంకట కార్తీక్, పీ.వి.చిన్వాస్ (ఎన్టీఆర్ జిల్లా), షేక్ తాంజీల్ (కష్ణాజిల్లా), ఎమ్.సుధనవ్ రవి నందన్ (నెల్లూరు), ఎస్.చరణ్ కుమార్ (గుంటూరు), బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, సిహెచ్.గీత ప్రీతి (కష్ణాజిల్లా), సిహెచ్.చైతన్య శ్రీ (తిరుపతి), సీహెచ్.అంజుప్రియ, ఆర్.హసీని (గుంటూరు), ఎమ్.మోక్ష (కడప), కె.తాను శ్రీ (అనంతపురం)లు ఎంపికయ్యారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించి పథకాలు కొనసాగించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు కోరారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెంబర్ 1214 ఇచ్చి నిలుపుదల చేసిందన్నారు. పథకాల అమలు కోసం గత 6 సంవత్సరాలుగా అనేక ఆందోళనలు చేసి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. అనంతరం సిఐటియు నగర కార్యదర్శి యం.బాబురావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.గోవిందు మాట్లాడుతూ విజయవాడ నగరంలో నిర్మాణ రంగంలో 36 రకాలు వత్తుల్లో వేలాదిమంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి, సంక్షేమ బోర్డు ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షులు జి.కృష్ణ, కమిటీ సభ్యులు జి.రామకృష్ణ, జి.హరిబాబు, వి.రాంబాబు, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలు

మాదక ద్రవ్యాల వాడకంతో భవిష్యత్తు అంధకారం అవుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల యాంటీ డ్రగ్స్‌పై అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పోలీసులు, కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి అమెరికన్ హాస్పిటల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్ఎ బొండా ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, ఘంటా కృష్ణమోహన్‌తో పాటు నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **నందిగామ :** అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎపిజి తిలక్ ఆధ్వర్యంలో నందిగామ పోలీసులు డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీను నిర్వహించారు. డిసిపి మహేశ్వరరాజు, ఏసీపి తిలక్, నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాల సేకరణ అరికట్టడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు స్వచ్ఛమైన సమాజాన్ని అందిద్దామని కోరారు. **మైలవరం :** మత్తు పదార్థాలు వాడటం వల్ల జీవితాలు చిత్తు అవుతాయని మైలవరం ప్రొఫెషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మైలవరం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇ ల్లా రవి, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **మైలవరం :** మైలవరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్‌హెచ్‌ఆర్ పాఠశాల నుండి మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సిఐ దాడి చంద్రశేఖర్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియా, మైలవరం, రెడ్డిగూడెం ఎస్ఐలు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ప్రతినిధులు, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు, సుధా, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** జాతీయ డ్రగ్ డి ఎడిక్షన్ డే సందర్భంగా ఆశయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇబ్రహీంపట్నం ఎస్సై విజయ లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ వి. రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిమ్రా ఫార్మసి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేకత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సమరం విద్యార్థులకు అవగాహన సదస్సు ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. **జగ్గయ్యపేట:** అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, డిఎస్పి ఏజీబి తిలక్, రూరల్ డిసిపి కె ఎన్ మహేశ్వరరాజు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు), పోలీసు అధికారులు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడారు. **విస్సన్నపేట :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే మాధురి మండల రెవెన్యూ అధికారి కే లక్ష్మీ కళ్యాణి, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.